www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
ఆదివారం | 20 | సెప్టెంబర్ | 2026 | పేజీలు: 08





# కోదాడలో కొలువుల సునామి




### మట్టిలో మాణిక్యాలకు మహర్దశ
### 30 వేల మందికి ఉద్యోగాలు
### రైతుబిడ్డలకు ఉద్యోగ భరోసా
### కోదాడ జాబ్ మేళాలో 300 కంపెనీలు
### కోదాడ, హుజూర్ నగర్ ప్రజలే మా కుటుంబశీ
### జాబ్ మేళాలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

కోదాడ, అక్షిత ప్రతినిధి : కోదాడ... కొలువుల సునామిని తలపించింది. దేశంలోనే ప్రతిష్టాత్మకంగా ఉద్యోగాల జాతర అలుముకుంది. పేరెన్నిక గల 300 కంపెనీలు హాజరై 30 వేల మందికి ఉద్యోగాలు కల్పించారు. కోదాడలో నిర్వహించిన జాబ్ మేళా దేశంలోనే అతిపెద్ద జాబ్ మేళాగా నిలిచిందని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణలో రైతులు తమ భూములను అమ్ముకుని తమ పిల్లలను ..మిగతా 2లో

# నీళ్ళున్నా... సాగుకివ్వట్లే

### సాగు నీటికి రోడ్డెక్కిన రైతులు
### వారబంధీగా నీరివ్వండి
### జూరాల ప్రాజెక్టు వద్ద రైతుల ధర్నా





మహబూబ్ నగర్/ ఆత్మకూరు, అక్షిత ప్రతినిధి : జలాశయంలో నీళ్ళున్నా... సాగుకివ్వట్లే.నీరొస్తుందని... ఇప్పటికే సాగుకు ఉపక్రమించిన రైతుల పంట పొలాలు ఎండి పోతున్నాయి. మునుపెన్నడూ నీరివ్వకుండా ఉండలే. ప్రతి సీజన్ కు ఆయకట్టుకు సాగు నీరిచ్చిన చరిత్ర ఉంది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు ఆయకట్టుకు నీరివ్వక పోవడంతో పంటలు ఎండి పోతున్నాయి. జూరాల జలాశయం నుంచి ఎడమ కాలువ తాగు సాగు నీటి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ఆందోళనకు దిగారు.జూరాల ..మిగతా 2లో

# భారీగా గంజాయి స్మగ్లింగ్ గుట్టురట్టు

### 2.28 కోట్లు విలువైన 426 కిలోల గంజాయి పట్టివేత
### కుత్బుల్లాపూర్ జోన్ ఎస్ఓటి దుండిగల్ పోలీసులు
### భర్త జైలులో ఉంటే భార్య గంజాయి దందాలోకి
### మహిళతో సహా 6 గురు అరెస్ట్

2






www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY

## నీళ్ళున్నా... సాగుకివ్వట్లే

**మొదటి పేజీ తరువాయి...**

ప్రాజెక్టు ఆయకట్టు రైతుల ప్రయోజనాలను కాపాడడంలో రాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల శాఖ పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులో 9 టీఎంసీల నీరు నిలువ ఉన్నప్పటికీ ప్రస్తుత ఖరీఫ్ లో వారబందీపై సైతం ఆయకట్టు కింద పంటలకు నీటిని విడుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు.ఆత్మకూరు మండల పరిధిలోని జూరాల ప్రధాన ఎడమ కాలువ కింద మొదటి ఆయకట్టుకు సాగునీరు సమకూర్చకపోవడం, జూరాల ప్రాజెక్టు చరిత్రలోనే మొదటిసారి అని పేర్కొన్నారు. ప్రస్తుత ఖరీఫ్లో పంటలను కాపాడే బాధ్యత పూర్తిగా ప్రభుత్వానిదేనని అన్నారు.ఇప్పటికే సాగు చేసిన వరి పంట రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జూరాల ఆయకట్టు కింద ఉన్న రైతులు నీటిని విడుదల చేయాలని ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. జూరాల ఆయకట్టు కింద వారబందీ అనగా వారానికి మూడు రోజుల ప్రకారం నీటిని విడుదల చేయాలని రైతుల డిమాండ్ చేశారు. ఎడమ కాలువ నీటిని విడుదల చేయకుంటే జూరాల ప్రాజెక్టు ఆయకట్టు కింద ఉన్న 800 ఎకరాల పూర్తి పంట నష్టం ఎండిపోయేఅవకాశం ఉంది. కుడి, ఎడమ కాలువలకు నిలిపివేసిన సాగునీరు జూరాల ప్రాజెక్టుకు వరదలు వస్తేనే నీటిని విడుదల చేస్తామని అధికారులు పేర్కొనడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చేంతవరకు చుక్క నీరు కూడా విడుదల చేయమని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందని రైతులు పేర్కొన్నారు.

## భారీగా గంజాయి స్మగ్లింగ్ గుట్టురట్టు

### 2.28 కోట్లు విలువైన 426 కిలోల గంజాయి పట్టివేత




**మేడ్చల్, అక్షిత బ్యూరో :** ఇతర రాష్ట్రాల నుంచి తీసుకువచ్చి రాష్ట్రంలో మత్తును సరఫరా చేసేందుకు వేసిన కుట్రను సైబరాబాద్ కుత్బుల్లాపూర్ జోన్ ఎస్ఓటి పోలీసులు భగ్నం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు వేదికగా జరుగుతున్న అంతర్రాష్ట్ర గంజాయి అక్రమ రవాణా ఒడిశా నుంచి మహారాష్ట్రకు భారీగా గంజాయిని తరలిస్తున్న ముఠాను ఛేదించి, దాదాపు రూ. 2 కోట్ల 28 లక్షల 87 వేల విలువైన 426 కిలోల గంజాయిని పట్టుకొని దుండిగల్ పోలీసులకు అప్పగించారు. ఈ కేసు సంబంధించి ఒక ప్రధాన మహిళా సూత్రధారితో సహా ఆరుగురు నిందితులను అరెస్ట్ చేయగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు మేడ్చల్ జోన్ డిసిపి ఎన్. కోటిరెడ్డి ఐపీఎస్ వెల్లడించారు. దుండిగల్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో కుత్బుల్లాపూర్ జోన్ డిసిపి కోటిరెడ్డి, ఎస్ ఓ టి డి సి పి శోభన్ బాబు,ఏసీపీ శెంకర్ రెడ్డి ల తో కలిసి తెలిపిన వివరాల ప్రకారం ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లాకు చెందిన సురంగిణి పరిచ్ఛ అలియాస్ సునీత అనే మహిళ ఈ దందాకు ముఠా నాయకురాలు. ఒడిశా నుంచి భారీ స్థాయిలో గంజాయిని కొనుగోలు చేసి, మహారాష్ట్రలోని సోలాపూర్ ప్రాంతానికి చెందిన పెడ్లర్లతో జతకట్టి అక్కడకు తరలించేందుకు ప్లాన్ వేసింది. ఇందులో భాగంగా గంజాయిని గుట్టుచప్పుడు కాకుండా ఒక డీసీఎం వాహనంలో నింపారు. ఆ డీసీఎంకు కాపలాగా (ఎస్కార్ట్గా) ముందు స్విఫ్ట్ కారును పైలటింగ్గా ఉపయోగిస్తూ ప్రయాణం సాగించారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన కుతుబుల్లాపూర్ జోన్ ఎస్ఓటీ మరియు దుండిగల్ పోలీసులు సెప్టెంబర్ 18 రాత్రి 8:00 గంటల సమయంలో ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్–5, దుండిగల్ సర్వీస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. అనుమానాస్పదంగా వచ్చిన స్విఫ్ట్ కారును, వెనుక ఉన్న డీసీఎంను అడ్డుకుని సోదా చేయగా.. అందులో లోడ్ చేసి ఉన్న 426 కిలోల గంజాయి లభ్యమైంది. అక్కడికక్కడే ఆరుగురిని అదుపులోకి తీసుకుని గంజాయితో పాటు 2 వాహనాలు, మొబైల్ ఫోన్లు, నగదును జప్తు చేశారు.

# కోదాడలో కొలువుల సునామి



**మొదటి పేజీ తరువాయి...**

చదివించారని, వారి కష్టానికి తగిన ఫలితం దక్కేలా మట్టిలో మాణిక్యాలుగా ఉన్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఎంతో కష్టపడి ఈ జాబ్ మేళాను నిర్వహించామని తెలిపారు.కోదాడ పట్టణంలో శనివారం ఎమ్మెల్యే, జాబ్ మేళా ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ పద్మావతి రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శాసన మండలి స్పీకర్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, అనిల్ కుమార్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ తదితరులతో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. దేశంలోనే పేరుగాంచిన 350 కంపెనీలు జాబ్ మేళాకు తరలివచ్చాయని, 30 వేల మందికి పైగా నిరుద్యోగ యువత హాజరై ఉద్యోగాల కోసం తమ అర్హతలను నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల ప్రజలే తమ కుటుంబ సభ్యులని పేర్కొన్నారు. గత 34 ఏళ్ళు గా 6సార్లు ఎమ్మెల్యే గా, రెండు సార్లు మంత్రిగా,2 సార్లు ఎంపీగా ప్రజా సేవా లో ప్రజల ఆదరాభిమానాలు పొందు తున్నఅన్నారు. ప్రస్తుతం జాబ్ మేళా లో కొందరికి ఆర్డర్లు ఇస్తున్నామని, మరి కొంత మందికి కంపెనీలు తమ సంస్థల్లో పూర్తి స్థాయిలో ఇంటర్వ్యూలు చేసి ఉద్యోగాలు ఇస్తాయనీ, ఎవరికి ఏ సమస్య ఉన్న తన కార్యాలయం లో సంప్రదించాలన్నారు.

**యువత జీవితాల్లో కొత్త అధ్యాయానికి కోదాడ జాబ్ మేళ నాంది**

**ప్రజా ప్రభుత్వం 60 వేల ఉద్యోగాలు కల్పించింది: గడ్డం ప్రసాద్**

కోదాడలో నిర్వహించిన మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువత జీవితాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికిందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. యువతకు విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు సుమారు 60 వేల ఉద్యోగాలు కల్పించిందని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలోనూ విస్తృత అవకాశాలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కోదాడలో కనీవినీ ఎరుగని రీతిలో జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమన్నారు. భారీ సంఖ్యలో కంపెనీలు, ఉద్యోగ అవకాశాలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా యువతకు నేరుగా ఉద్యోగావకాశాలు పొందే అవకాశం కల్పించారని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన విద్య, ఉపాధి హక్కులను సమర్థవంతంగా అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలను మెరుగు పరుచుకుని అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోదాడలో నిర్వహించిన జాబ్ మేళా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో కీలక వేదికగా నిలిచిందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా అనేక మంది యువతకు తమ విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునే అవకాశం లభించిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 60 వేల ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు. యువతకు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేటు రంగంలోనూ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. కోదాడలో ఇంత పెద్దఎత్తున, కనీవినీ ఎరుగని రీతిలో జాబ్ మేళా నిర్వహించడం ద్వారా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు కొత్త ఆశలు కల్పించామని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన విద్య, ఉపాధి హక్కులను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. యువతలో ఉన్న ప్రతిభ, నైపుణ్యాలను గుర్తించి వారికి తగిన అవకాశాలు కల్పిస్తే రాష్ట్ర అభివృద్ధిలో వారు కీలక భాగస్వాములవుతారని గడ్డం ప్రసాద్ అన్నారు.

**ఉమ్మడి నల్గొండ జిల్లాలో రూ.10 వేల కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్, రోడ్ల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కృషి: శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి దంపతులు నిరంతరం కృషి చేస్తున్నారని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే తపన ఉత్తమ్, పద్మావతి దంపతుల్లో ఉందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కోదాడలో భారీ స్థాయిలో జాబ్‌మేళా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.



ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాగునీటి రంగంతో పాటు రహదారుల అభివృద్ధికి సుమారు రూ.10 వేల కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషి చేస్తున్నారని గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యంగా రైతుల పంటలను కాపాడేందుకు సాగునీటి వనరుల అభివృద్ధిపై మంత్రి నిరంతరం దృష్టి సారిస్తున్నారని అన్నారు. రైతుల ప్రయోజనాల కోసం 24 గంటలు శ్రమించే వ్యక్తిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పనిచేస్తున్నారని కొనియాడారు. పౌరసరఫరాల శాఖ మంత్రిగా గత మూడేళ్లుగా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకున్నారని గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. రైతులకు పంటకు గిట్టుబాటు ధర, ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా చూడటంతో పాటు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతుల సమగ్ర అభివృద్ధే తమ అందరి లక్ష్యమని స్పష్టం చేశారు. రైతు సంక్షేమం, సాగునీటి సదుపాయాల కల్పన, రహదారుల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాల్లో ప్రభుత్వం ముందుకు సాగుతోందని గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు మార్కెట్ కమిటీ చైర్మన్ కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, టీపీపీసీ కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి బీసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్, ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి , సూర్యాపేట డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న నల్లగొండ డిసిసి అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కైలాష్, టూరిజం మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, కోదాడ జాబ్ మేళాలో వివిధ విభాగాల్లో బాధ్యతలు తీసుకున్న నాయకులు కేఎల్ఎం ప్రసాద్ బషీర్, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, కోదాడ మున్సిపల్ కౌన్సిలర్లు, ఫ్లోర్ లీడర్ , కందుల కోటేశ్వరరావు, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీఓ సూర్య నారాయణ, రెవిన్యూ, పోలీస్, హెల్త్, పంచాయతీ రాజ్ సిబ్బంది, సర్పంచ్ లు వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ, మండల శాఖల, మహిళా సంఘాల నాయకులు ఉన్నారు.

# స్వచ్ఛతే సేవ.. ప్రతి ఒక్కరి బాధ్యత

### స్వచ్ఛత హి సేవ పోస్టర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి




**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న స్వచ్ఛత హి సేవ (పరిశుభ్రతయే సేవ) కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసి, పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను తెలియజేయడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు.

ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని, “పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత” అనే భావనను ప్రజల్లో మరింత బలోపేతం చేయాలని సూచించారు. “మన ఊరు పరిశుభ్రత.. మన బాధ్యత” అనే భావన ప్రతి ఒక్కరిలో పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

**వినాయక నిమజ్జనంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం**

రాబోయే వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని వినాయక మండపాల నిర్వాహకులు, భక్తులు, ప్రజలు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని జిందం కళా చక్రపాణి కోరారు. సహజమైన పువ్వులు, సహజ రంగులను మాత్రమే వినియోగించాలని, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ పువ్వులు, రసాయనిక రంగులను ఉపయోగించవద్దని సూచించారు.

వినాయకుడికి ప్రతిరోజూ నిర్వహించే పూజా కార్యక్రమాల్లో వినియోగించిన పువ్వులు, ఇతర పూజా సామగ్రిని నీటిలో వేయకుండా సంబంధిత మున్సిపల్ సిబ్బందికి అందించాలని కోరారు. తద్వారా నీటి కాలుష్యాన్ని నివారించడంతో పాటు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు.

మన ఊరిని మనమే పరిశుభ్రంగా ఉంచుకొని, పరిశుభ్రతలో సమాజానికి ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చైర్‌పర్సన్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాషా స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణపై తన సందేశాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, విప్ బుర్ర మల్లికార్జున్, కౌన్సిలర్ సభ్యులు బత్తుల రమేష్ బూర బాలు, ఎర్రం వెంకట్రాజ్యం, మొగిలి నాగరాజు, కూర భాగ్యలక్ష్మి దేవరాజ్, ఎలుక వెంకటేశం, ఆడెపు చంద్రకళ ప్రభాకర్, అడిచెర్ల రూప సాయి కృష్ణ, పాషికంటి రమ్య , కోఆప్షన్ సభ్యులు , మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ మీడియా కోశాధికారిగా నందగిరి నరేష్



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** టి.యు.డబ్ల్యూ.జే నల్గొండ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కోశాధికారిగా 6టీవీ ఉమ్మడి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నందగిరి నరేష్‌ను నియమించినట్లు నల్గొండ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు జక్కల పరమేష్, ఉపాధ్యక్షుడు దోటి శ్రీనివాస్ లు మాట్లాడుతూ..నూతన కార్యవర్గ సభ్యులు అందరి సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నూతన కోశాధికారి నందగిరి నరేష్ మాట్లాడుతూ... వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, కోశాధికారి నియామకానికి సహకరించిన ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

నూతన కోశాధికారిగా నియమితులైన నందగిరి నరేష్ ను పలువురు జర్నలిస్టులు, సంఘం నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## బీరం హర్షవర్ధన్‌రెడ్డి

# తండ్రి మృతికి కేటీఆర్ పరామర్శ

### లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు





**నాగర్ కర్నూల్/ కొల్లాపూర్ అక్షిత ప్రతినిధి:** నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం సింగోటం గ్రామంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు శనివారం పర్యటించారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, బీరం హర్షవర్ధన్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన సానుభూతిని తెలియజేశారు. కేటీఆర్ వెంట అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, అంజయ్య యాదవ్ తదితరులు ఉన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సుద్దకల్ అంగన్వాడీ కేంద్రంలో జాతీయ 9వ పోషణ మాస కార్యక్రమం



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** జాతీయ 9వ పోషణ మాసం సందర్భంగా శనివారం కల్వకుర్తి మండల పరిధిలోని సుద్దకల్ అంగన్వాడీ కేంద్రంలో జాతీయ 9వ పోషణ మాసం కార్యక్రమం అంగన్వాడి టీచర్ స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో “ఆరోగ్యవంతమైన పిల్లలే మన భవిష్యత్తు”లి అనే యాక్టివిటీని జరుపుకున్నాము. ఈ యాక్టివిటీలో భాగంగా లోప పోషణ ఉన్న పిల్లల తల్లులకు సమావేశం ఏర్పాటు చేసి, ఏఎన్ఎం మంజుల , పద్మ , ఆశా వర్కర్ చిట్టెమ్మ, మరియు పిల్లల తల్లులు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు. వారికి పిల్లలకు సరైన పౌష్టికాహారం అందించాలని, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడం జరిగింది.

# క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

### అండర్ -14, అండర్-17 క్రీడల్లో ఎంజేపీటీ విద్యార్థుల విజయకేతనం...

### పీడీలు గౌర వెంకటేష్, బి విజయ్ కుమార్‌లకు అభినందనల వెల్లువ

### ఎంజేపీటీ పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ బి.శిరీషా రెడ్డి



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రిన్సిపాల్ బి.శిరీష రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ మండల స్థాయిలో చార్మినార్ జోన్ లో జరిగిన అండర్- 14,అండర్-17 కబడ్డీ,ఖోఖో క్రీడా విభాగాలలో చౌటుప్పల్ మండలం,తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ బాలుర పాఠశాల,కళాశాల విద్యార్థులు హైదరాబాద్ మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించి తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బి శిరీషా రెడ్డి మాట్లాడుతూ..విద్యార్థులు అండర్-14,అండర్ -17 క్రీడా విభాగాలలో మండల స్థాయిలో విజయం సాధించి జిల్లా స్థాయి పోటీలకు 24 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. మండల స్థాయి ఎస్.జి.ఎఫ్ క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను క్రీడల్లో నిష్ణాతులుగా తయారుచేసిన పాఠశాల పీడీలు గౌర వెంకటేష్ , బి విజయ్ కుమార్ లను ప్రత్యేకంగా అభినందించారు. జరగబోయే జిల్లా,రాష్ట్ర స్థాయి క్రీడల్లో కూడా విద్యార్థులు విజయం సాధించి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.శనివారం పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి శిరీష రెడ్డి, అధ్యాపక బృందం ఫిజికల్ డైరెక్టర్లను ప్రత్యేకంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏటీపీ లు రవికుమార్, మహేందర్ రెడ్డి,డి డబ్ల్యు శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వెదురు, ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు అదనపు ఆదాయం

## ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ఉద్యాన అధికారి సోమేశ్వరరావు





**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని జిల్లా ఉద్యాన అధికారి పి. సోమేశ్వరరావు సూచించారు. తక్కువ నీటి వినియోగంతో మెరుగైన దిగుబడులు సాధించడంతో పాటు అదనపు ఆదాయం పొందేందుకు పంటల మార్పిడిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కోహిర్ మండలం పైడిగుమ్మల్ గ్రామానికి చెందిన రైతు రామకృష్ణ ప్రసాద్ పొలంలో వెదురు సాగుపై అవగాహన సదస్సు, ఆయిల్‌పామ్ సాగుపై శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారులు వెదురు, ఆయిల్‌పామ్ సాగు విధానాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, రాయితీలు, పంటల వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. జాతీయ వెదురు పథకంలో భాగంగా పొలం గట్లపై వెదురు మొక్కలను సాగు చేసుకునే రైతులకు ఒక్కో మొక్కకు రూ.90 చొప్పున రాయితీ అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా సమూహ సాగు విధానంలో ఎకరానికి రూ.14,400 చొప్పున ఉద్యాన శాఖ ద్వారా రాయితీ అందిస్తున్నట్లు వివరించారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రత్యామ్నాయ పంటల సాగును చేపట్టాలని సోమేశ్వరరావు సూచించారు.

**ఆయిల్‌పామ్‌కు 90 శాతం రాయితీ**

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఆయిల్‌పామ్ విస్తరణ కార్యక్రమంలో భాగంగా రైతులకు 90 శాతం రాయితీపై ఆయిల్‌పామ్ మొక్కలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మొదటి నాలుగేళ్లపాటు అంతర పంటల సాగు, పంట నిర్వహణ ఖర్చుల కోసం ఎకరానికి రూ.4,200 చొప్పున ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేస్తుందని వివరించారు.

రైతు రామకృష్ణ ప్రసాద్ పొలంలోని ఆయిల్‌పామ్ తోటలో కోకోవాను అంతర పంటగా సాగు చేస్తున్న విధానాన్ని రైతులకు ప్రత్యక్షంగా చూపించారు. ఆయిల్‌పామ్ తోటల్లో కోకోవాను అంతర పంటగా సాగు చేయడం ద్వారా భూమిని సమర్థంగా వినియోగించుకోవడంతో పాటు అదనపు ఆదాయం పొందవచ్చని అధికారులు తెలిపారు. ఆయిల్‌పామ్ సాగుకు నీటి వసతి ఎంతో అవసరమని, ప్రతి మొక్కకు అవసరమైన మేరకు నీరు అందించేందుకు బిందుసేద్య పరికరాలను కూడా రాయితీపై అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుతం సుమారు 4,994 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు జరుగుతోందని జిల్లా ఉద్యాన అధికారి పి. సోమేశ్వరరావు తెలిపారు. ప్రస్తుతం ఆయిల్‌పామ్ గెలల ధర టన్నుకు సుమారు రూ.24 వేల వరకు ఉందని పేర్కొంటూ, రైతులు ఆయిల్‌పామ్ సాగుపై మరింత ఆసక్తి చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి కే. సునీత రోజ్, కేవీకే శాస్త్రవేత్త శైలజ, ఉద్యాన అధికారి సతీష్, గోద్రెజ్ అగ్రోవేట్ సంస్థ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# ఆలూర్ గంగారెడ్డి 4వ వర్ధంతి...!

## తండ్రి ఆశయాల కోసం నిరంతరం పోరాడతా

### ఆలూర్ గంగారెడ్డి కుమార్తె విజయభారతి





**ఆర్మూర్,అక్షితబ్యూరో:** ఆలూర్ గంగారెడ్డి 4వ వర్ధంతి వేడుకలు స్వగ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు గంగారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా విజయభారతి మాట్లాడుతూ.. తన తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమన్నారు. రైతుల సమస్యలు, ఎర్రజొన్న ఉద్యమం, తెలంగాణ మలిదశ ఉద్యమంలో తండ్రి చేసిన పోరాటాలను గుర్తుచేశారు. ఇంజనీరింగ్‌తో పాటు న్యాయవిద్య పూర్తి చేసిన తాను రైతులు, మహిళలు, నిరుపేదలకు అండగా నిలుస్తానన్నారు.

ఏజీఆర్ ఆలూర్ గంగారెడ్డి ఫౌండేషన్/ట్రస్ట్ ద్వారా రైతులకు ఆర్థిక, పేదలకు వైద్య సహాయం అందించడంతో పాటు మహిళల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పోరాడతానని స్పష్టం చేశారు. అరవింద్ శర్మ మాట్లాడుతూ గంగారెడ్డి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని, రాబోయే రోజుల్లో ఉచిత వైద్య శిబిరాలు, మహిళలకు క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, గంగారెడ్డి కుటుంబ సభ్యులు, ఆత్మీయులు పాల్గొన్నారు.

# నూత్‌పల్లిలో ఘనంగా స్మార్ట్ కార్డుల పంపిణీ...!





**ఆర్మూర్, అక్షిత బ్యూరో:** డొంకేశ్వర్ మండలం నూత్‌పల్లి గ్రామంలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురకంటి రాజారెడ్డి, ఉప సర్పంచ్ గోపిడి నర్సారెడ్డి, జీపీవోతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. స్మార్ట్ కార్డుల ద్వారా ప్రజలకు అవసరమైన సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామంలో ప్రభుత్వ పథకాలు, ప్రజా సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు గ్రామపంచాయతీ తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని స్మార్ట్ కార్డులను స్వీకరించారు.

# సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాలి

## ప్రధాని మోదీకి లేఖ రాసిన మాజీ ఎంపీ గొట్టె భూపతి





GOTTE BHUPATHY
EX MEMBER OF PARLIAMENT-(LOK SABHA)
H. No 7-2-384, Maukammathota, Karimnagar District-505001, (T.S)

Date:- 15-09-2026

To
The Hon'ble Prime Minister of India
Shri Narendra Modi ji,
Lok Sabha

Dear Sir,

Sub:- Peddapally Parliamentary Constituency - Establishment of a Central University at the focal point of the industrial area of the Constituency - Req - Reg

I deem it a privilege to bring to your notice that the major industrial belt of the Peddapally Parliamentary Constituency comprises Singareni Collieries, Ramagundam (NTPC), Fertilizer City (Godavarikhani). It is learnt that the majority of children of the families of labourers working in the Singareni Collieries, NTPC and Fertilizer City have been deprived of higher education over the decades. Children of the labour families in this area can't afford to join the private colleges and institutions. Because they are poor, downtrodden and belong to SC, ST and OBC categories. As such higher education is not accessible to them.

In the light of the above situation, I request you to establish a Central University to cater the higher education needs of these industrial towns.

With best regards,

Yours Sincerely,

GOTTE BHOOPATHY
Ex-MP, Peddapally
Telangana State.

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ ఎంపీ గొట్టె భూపతి ప్రధానమంత్రి నరేంద్రమోడీకి లేఖ రాశారు. పెద్దపల్లి ప్రాంతంలో సింగరేణి కాలరీస్,ఎన్టీపిసి,ఎరువుల కర్మాగారంతో పాటు ఎన్నో భారీ పరిశ్రమలు నెలకొని ఉన్న విషయాన్ని ఆయన తన లేఖలో ప్రస్తావించారు. వీటితోపాటు చిన్న,మధ్యతరహా పరిశ్రమలలో తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా దేశం నలుమూలల నుంచి ఎంతో మంది ఉద్యోగ, ఉపాధి నిమిత్తం ఈ ప్రాంతానికి వచ్చి స్థిరపడ్డారని మాజీ ఎంపీ భూపతి ప్రధానికి రాసిన లేఖలో వివరించారు. అనేక పరిశ్రమలకు పాలవాళంగా మారిన ఈ ప్రాంతంలో దశాబ్దాల నుంచి స్థిర నివాసం ఏర్పరుచుకుని జీవనం సాగిస్తున్న వారు కూడా ఉన్నారని ఉదాహరణలతో పేర్కొన్నారు. ఉద్యోగులు, కార్మికుల పిల్లలు ప్రైవేటు కాలేజీలు, విద్య సంస్థల్లో చేరడానికి చాలా సమస్యలున్నాయని, అందులో ప్రధానమైనది ఆర్థిక సమస్య అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కార్మిక కుటుంబాల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతంలో సెంట్రల్ వర్సిటీని ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలోని పరిశ్రమలు, సంస్థలతోపాటు ప్రైవేటు పరిశ్రమలు, సంస్థల్లో వేలాది మంది ఉద్యోగులు పనిచేస్తూ ఉపాధి పొందుతున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. వీరందరినీ దృష్టిలో పెట్టుకుని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాలని ఆయన ప్రధానిని కోరారు. ఆవశ్యకత ఎంతైనా ఉంది.ఈ విషయంపై దృష్టి సారించి, పారిశ్రామిక పట్టణంగా గుర్తింపు పొందిన పెద్దపల్లి లేదా గోదావరిఖని ప్రాంతాల్లో సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీ గొట్టె భూపతి ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి విజ్ఞప్తి చేశారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# వర్షాల్లోనూ విధి నిర్వహణకు సిబ్బంది సిద్ధంగా ఉండాలి

## పోలీస్ సిబ్బందికి రైన్ కోట్లు పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ డి.జానకి



**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ ఆదేశాల మేరకు వర్షాకాలంలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది సౌకర్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ సిబ్బందికి రైన్ కోట్లు అందజేయడం జరిగింది. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.జానకి పోలీస్ సిబ్బందికి రైన్ కోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీమతి డి.జానకి మాట్లాడుతూ వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా పోలీస్ సిబ్బంది తమ విధులను నిరంతరం నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో సిబ్బంది ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వారికి అవసరమైన రక్షణ పరికరాలు, సౌకర్యాలు అందించడం ద్వారా మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

ప్రజల భద్రత కోసం విధులు నిర్వహించే ప్రతి పోలీస్ సిబ్బంది ఆరోగ్యం, భద్రతకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని ఎస్పీ తెలిపారు. వర్షాకాలంలో రహదారులు, ట్రాఫిక్, బందోబస్తు తదితర విధుల్లో పనిచేసే సిబ్బంది రైన్ కోట్లను వినియోగించుకుని సురక్షితంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ సిబ్బందికి మెరుగైన పని వాతావరణం కల్పిస్తూ, అవసరమైన సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడంపై జిల్లా పోలీస్ శాఖ నిరంతరం దృష్టి సారిస్తుందని ఎస్పీ తెలిపారు.

# శ్రీశైలం వెళ్తున్న బస్సు,టిప్పర్ ఢీకొన్న ఘటన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

### ప్రయాణికుల భద్రతపై అధికారులను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్





**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్‌కర్నూల్ పట్టణంలోని బస్సు డిపో సమీపంలో శనివారం తాండూర్ నుంచి శ్రీశైలం వెళ్తున్న ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. అదే సమయంలో అటుగా వెళ్తున్న జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఘటనను గమనించి వెంటనే అక్కడికి చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికుల పరిస్థితిపై కలెక్టర్ ఆరా తీశారు. ప్రయాణికులకు ఏమైనా ప్రమాదం సంభవించిందా,



ఎవరికైనా గాయాలయ్యాయా అనే వివరాలను అక్కడున్న అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికుల భద్రతకు సంబంధించి తీసుకున్న చర్యలను కూడా అధికారులను అడిగి తెలుసుకున్నారు.

బస్సు, టిప్పర్ డ్రైవర్లకు స్వల్ప గాయాలైనట్లు ట్రాఫిక్ ఎస్ఐ కళ్యాణ్ యాదవ్ సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. గాయపడిన వారికి అవసరమైన వైద్య సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ప్రమాదం కారణంగా రహదారిపై ఏర్పడిన పరిస్థితులను కలెక్టర్ పరిశీలించి, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై వివరాలను తెలుసుకున్నారు.

ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రమాదాలు చోటుచేసుకోకుండా రహదారి భద్రతా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లపై ముందస్తు దృష్టి..

### తెల్లవారుజామున ఘాట్‌లను పరిశీలించిన ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీస్



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** ఘాట్‌ల వద్ద భద్రత, బారికేడింగ్, లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణపై అధికారులకు కీలక సూచనలు వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఈరోజు తెల్లవారుజామున జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీస్ నిమజ్జన ఘాట్‌లను సందర్శించి అక్కడి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఘాట్‌ల వద్ద భక్తుల రాకపోకలు, బారికేడింగ్, లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలించిన ఎస్పీ, నిమజ్జన సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

శోభాయాత్రలు సాగే మార్గాల్లో ట్రాఫిక్ సజావుగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, నిమజ్జన ఘాట్‌ల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీస్ తో పాటు నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు కృష్ణ, సమ్మయ్య, ఎస్ఐలు, బందోబస్తు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీనిధి రుణాల బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్





**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ శనివారం పరిశీలించారు. అనంతరం శ్రీనిధి పథకాలపై రిసోర్స్ పార్సన్స్ (ఆర్.పి) లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీనిధి పథకాల అమలు, రుణాల పంపిణీ, బకాయిల వసూళ్ల పురోగతిని అదనపు కలెక్టర్ సమీక్షించారు. ముఖ్యంగా నిధుల దుర్వినియోగానికి సంబంధించిన కేసులు, వసూలు కాని రుణ బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులు, ఆర్.పి లను అదనపు కలెక్టర్ ఆదేశించారు.

బకాయిల వసూళ్లకు సంబంధించి అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న మొత్తాలను రికవరీ చేసేందుకు అధికారులు, ఆర్.పి లు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

శ్రీనిధి పథకాల లక్ష్యాలను సమర్థవంతంగా సాధించేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు.

## గంగాధర మండలంలో వినాయక మండపాల వద్ద బాంబ్ డిస్పోజల్ టీమ్ తనిఖీలు



**గంగాధర అక్షిత న్యూస్:** గంగాధర ఎస్ఐ బి. వంశీ కృష్ణ ఆధ్వర్యంలో బాంబు డిస్పోజల్ టీమ్‌తో కలిసి శనివారం ఆయన మండలంలోని వివిధ వినాయక మండపాలను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులకు భద్రతా చర్యలు, అనుమానాస్పద వస్తువుల పట్ల అప్రమత్తత, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్సై అవగాహన కల్పించారు. ప్రజలు మరియు వినాయక మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించి శాంతియుతంగా, సురక్షితంగా వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని ఎస్ఐ బి. వంశీ కృష్ణ సూచించారు.

## పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరం

### గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్



**రామన్నపేట అక్షిత ప్రతినిధి :** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో కీలకమని బోగారం గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ అన్నారు. శనివారం రామన్నపేట మండలం బోగారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ--తల్లిదండ్రుల సమావేశం (టీచర్స్--పేరెంట్స్ మీటింగ్) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కూనూరు సాయికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పిల్లల చదువు, క్రమశిక్షణ, విద్యాభివృద్ధిపై తల్లిదండ్రులు నిరంతరం శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు గ్రామంలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు పాఠశాలలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, తీసుకుంటున్న చర్యలను వివరించారు. సమావేశంలో విద్యార్థుల ప్రగతి నివేదికలను తల్లిదండ్రులకు చూపించి, వారి చదువు, ప్రగతిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు మెంబర్ నేరటి మానస సురేష్ యాదవ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పబ్బు జ్యోతి, అంగన్‌వాడీ టీచర్ బత్తుల వసంత, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



**చిలుకూరు సెప్టెంబర్ 19 (అక్షిత న్యూస్):** మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థులకు చేతివృత్తులు వాటి పరిచయాలు, జానపద నృత్యాలు, వ్యాసరచన పోటీలు, వకృత్వ పోటీలు నిర్వహించారు. అదేవిధంగా విద్యార్థుల కు స్కిల్ డెవలప్మెంట్, వ్యక్తిగత పరిశుభ్రత స్వయం పరిపాలన తదితర విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన డాక్టర్ సజ్జనకుమారి, కైలాస వెంకటేశ్వర్లు అమీదా, క్రాఫ్ట్ టీచర్ ఎం ఝాన్సీ రాణి లను సన్మానించి నట్లు ప్రధానోపాధ్యాయులు రాజారామ్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోదండరామయ్య, ఆదినారాయణ, రవికుమార్,రామారావు, శాంసంన్ రామకృష్ణ, అప్పారావు,రేణుక,కృష్ణ సి ఆర్ పి కవిత,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చౌక్, ప్రభుత్వ ఆసుపత్రి చౌరస్తాలో నూతన ట్రాఫిక్ ఔట్‌పోస్ట్ బూత్‌లు ప్రారంభం




**కరీంనగర్ అక్షిత బ్యూరో:** నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రయాణికుల భద్రతే ధ్యేయంగా తెలంగాణ చౌక్, ప్రభుత్వ ఆసుపత్రి చౌరస్తాలో ఏర్పాటు చేసిన నూతన ట్రాఫిక్ ఔట్‌పోస్ట్ బూత్‌లను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నగరంలోని రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంతో పాటు నిరంతరం పర్యవేక్షించేందుకు ఈ ఔట్‌పోస్ట్ బూత్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రయాణికులు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామితో పాటు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సంజీవ్, అంజయ్య, సబ్-ఇన్‌స్పెక్టర్లు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** సిద్దిపేట జిల్లా సిపి రష్మీ పేరు మాల్ ఆదేశాల మేరకు సురక్ష నేత్ర లో భాగంగా, శనివారం చేర్యాల మండలంలోని కడవేర్గు గ్రామంలో గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి రమేష్ ఆధ్వర్యంలో 14 సీసీ కెమెరాలను గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేయగా, కెమెరాల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా అడిషనల్ డీసీపీ కుశాల్కర్ హాజరై, గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి రమేష్ తో కలిసి సిసి కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ.. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు పాత్ర చాలా విలువైనదని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసు అధికారులతో సమానమని తెలిపారు. కావున గ్రామంలో ప్రతి ఒక్కరూ మీ షాపుల దగ్గర కానీ, మీ ఇంటి వద్ద కానీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. అనంతరం సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించిన దాతలు తాళ్లపల్లి నర్సయ్య, పొన్నం దాసు, కోడూరి సత్యనారాయణ లను శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ రమేష్ నాయక్, ఎస్ఐ అపూర్వ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, మరియు గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన మర్రి నిరంజన్ రెడ్డి



**రంగారెడ్డి అక్షిత బ్యూరో:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్టు మండల్ తారామతి పెట్ గ్రామానికి చెందిన అచ్చిన శ్రీవాణి కి 60 వేల రూపాయలు, ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన గుండ్ల విక్రమ్ కి 60 వేల రూపాయల చెక్కులు తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో మంజూరు చేయించిన ఇబ్రహీం పట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి లబ్ధిదారులకు శనివారం రోజు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీటి పరిరక్షణ
# గుంతల నిర్మాణం చేపట్టాలి

### ఎంపిడిఓ శేషగిరిశర్మ




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** వివిజిరాంజీ పథకం కింద ప్రతి ఇంటికి మ్యాజిక్ సోక్ పిట్, కమ్యూనిటీ సోక్ పిట్, బోర్ వెల్ రీఛార్జి కట్టడాలు, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ నిర్మించాలని ప్రతి రైతుకు ఫారం పాండ్ కట్టుకోవడం వల్ల చేప పిల్లల పెంచుకోవడానికి తీగజాతి పంటలు వేసుకోవడానికి ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని అదేవిధంగా లేబర్ రిపోర్టు పెరగడానికి అవకాశం ఉంటుందని ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ తెలిపారు. శనివారం మండల పరిషత్ ప్రత్యేక అధికారి డాక్టర్ జె.వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన అభివృద్ధి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలో మంజూరైనా 12 అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్స్ నిర్మాణం పనులు ప్రారంభించాలని సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులను

కోరారు. రేషన్ కార్డులపై సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, అర్హులు రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకొవాలని తహసిల్దారు పి.శ్రీనివాస్ కోరారు. ఎరువులు, విత్తనాల సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ రైతులకు నాణ్యమైన ఇన్పుట్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నామని వ్యవసాయ అధికారి ఎం.రుషేంద్రమణి తెలిపారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్ రెండు జతల యూనిఫాం పంపిణీ చేసినట్లు మండల విద్యాధికారి డి.ధర్మానాయక్ తెలిపారు. పశువులకు టీకాలు, నట్టల నివారణ మందులు కృత్రిమ గర్భధారణ చేసినట్లు పశుసంవర్ధక అధికారి డాక్టర్ చింత జ్ఞానేశ్వర్ ప్రసాద్ తెలిపారు. తక్కెళ్లపాడు ఆలగడప లక్ష్మీపురంలో ఇంకా ప్రారంభం చేయని వివో బిల్డింగులు వెంటనే ప్రారంభించాలని, ఎస్బిఎం నిధుల కింద మంజూరు చేయబడిన డ్రైన్ ఎండ్ కమ్యూనిటీ సోక్ పిట్లు తొందరగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఏఈ వరలక్ష్మి సర్పంచులకు తెలిపారు. విద్యుత్తు ఎఇ అమర్ సింగ్ సమావేశానికి రాకుండా లైన్ మెన్ హాజరైనందుకు సర్పంచులు ఏఈ రావాలని పట్టుబట్టినారు. వాటర్ ట్యాంక్ తండా దగ్గర ఆర్ 5 ఎత్తిపోతల పథకానికి చెందిన రిపేర్ పనులు పూర్తి చేసినట్లు నీటిపారుదల ఏఈ ప్రభాకర్ తెలిపారు.

గర్భిణీలకు టిటి మొదటి రోజు రెండవ డోసు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు అందజేసినట్లు, ప్రభుత్వ ఆసుపత్రిలో 153 సాధారణ కాన్పులు చేయించుకున్నారని 316 మంది పిల్లలకు బీసీజీ వేసినట్లు 630 మందికి మీజిల్స్ వేసినట్లు 1390 ల్యాబ్ పరీక్షలు నిర్వహించినట్లు మండల వైద్యాధికారి పీహెచ్సి డాక్టర్ ఎస్కె.మొయిద్ తెలిపారు. మిర్యాలగూడ నుండి దిలావర్పూర్ వరకు రోడ్డు వెడల్పు పని వయా టీక్యతాండ ప్రగతిలో ఉన్నదని ఆర్ అండ్ బి ఏఈ రాంబాబు తెలిపారు. బిందు సేద్య పరికరాలపై 90% ఎస్సీ ఎస్టీ రైతులకు, 80 శాతం చిన్న సన్న కారు రైతులకు, 70 శాతం పెద్ద రైతులకు రాయితీ కల్పిస్తున్నట్టు 12, 20 ఎకరాల వరకు మాత్రమే డ్రిప్ రాయితీ ఉందని ఆయిల్ ఫాం సాగు చేసుకునే రైతులు దరఖాస్తు చేసుకోవాలని హార్టికల్చర్ అధికారి ఎస్కే.నసీమా తెలిపినారు. ప్రతి గ్రామంలోని సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ల ఫారం పాండు తవ్వుకొనుటకు రైతులకు, ప్రతి ఇంటికి ఇంకుడు గుంత తవ్వుకొనుటకు జలసిరి పనులపై అవగాహన పెంచుటకు గ్రామాలలో తెలియజేయాలని ప్రత్యేక అధికారి ఎపిఎంలకు కోరారు. గ్రామాలలో ఇంకా ప్రారంభించని ఇందిరమ్మ ఇండ్లు రద్దు చేయుటకు లబ్ధిదారుల పేర్లు తెలపాలన్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు,



## తెలంగాణ యువతకు అంతర్జాతీయ
# అవకాశాలే లక్ష్యంగా ముందుకెళతాం

### ఎంపీ గడ్డం వంశీకృష్ణ...

**పెద్దపల్లి, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ యువతను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టడమే తమ లక్ష్యమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు.

వివేక్ టామ్ కంపెనీ ద్వారా ఉద్యోగ అవకాశాల కోసం జర్మనీ పంపించడం జరుగుతుంది

కేటీఆర్ కుటుంబానికే విదేశాల్లో చదువు, ఉద్యోగ అవకాశాలు పరిమితం కావాల్సిన అవసరం లేదని, తెలంగాణలోని ప్రతి యువకుడికి ప్రపంచ స్థాయి అవకాశాలు అందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని, సంవత్సరానికి సుమారు 10 వేల ఉద్యోగ అవకాశాలు అందించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. అలాగే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, ఏటీసీ సెంటర్ల ద్వారా శిక్షణ అందించి, సంవత్సరానికి సుమారు 25 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.



యువత భవిష్యత్తు కోసం చేపడుతున్న ఈ కార్యక్రమాలను రాజకీయ కుట్రలతో అడ్డుకోవడం సరికాదని వంశీకృష్ణ అన్నారు. కేటీఆర్‌పై విమర్శలు చేస్తూ, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా కుట్ర రాజకీయాలకు పాల్పడితే ప్రజలే తగిన సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద నిలబడి ఈ విషయాన్ని స్పష్టంగా చెబుతున్నామని పేర్కొన్న ఎంపీ, అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలను కూడా తప్పుబట్టారు. ఆ వ్యాఖ్యలను పార్టీ నాయకత్వం ఖండించకుండా సమర్థించడం వారి వైఖరిని స్పష్టం చేస్తోందని అన్నారు.

తెలంగాణ యువతకు ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, విదేశీ అవకాశాలు కల్పించడమే తమ ప్రాధాన్యత అని, రాజకీయ విమర్శలకు సమాధానం ప్రజల అభివృద్ధి ద్వారానే ఇస్తామని గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.

# డీజే సౌండ్స్‌తో ప్రజల ప్రాణాలకు ముప్పు



**వినోదం పేరుతో శబ్ద కాలుష్యం**

**ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం**

**డీజేలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న పసిపిల్లలు వృద్ధులు**

**డీజే సౌండ్స్ నిషేధించాల్సిందే**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఒకప్పుడు కొన్ని వేడుకలు మాత్రమే డీజే సౌండ్స్ వినియోగించేవారు ప్రస్తుతం పెళ్లి చావు ఉత్సవం ఏదైనా దేవుని పేరుతో బోనాల పేరుతో డిజె సౌండ్స్ లేకుండా ఉత్సవాలు ఎవరూ చేయటం లేదు. దీంతో శబ్ద కాలుష్యం పెరిగిపోయి ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి గత కొన్ని నెలల్లో తెలుగు రాష్ట్రాల్లో డిజె సౌండ్స్ తో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ఈ మధ్యకాలంలో ఖమ్మం జిల్లా అల్లిపురంలో సైతం ఓ వ్యక్తి డిజె సౌండ్స్ దాటికి తట్టుకోలేక గుండెపోటుతో మృతి చెందారు. నిన్నగాక మొన్న ఆంధ్రప్రదేశ్ లో ఇద్దరు డిజె సౌండ్స్ దాటికి కుప్పకూలి మృతి చెందారు. గత 6 నెలల కాలంలో సుమారు 20 – 30 మంది డీజే సౌండ్స్ తో ప్రాణాలు కోల్పోయారు పోలీస్ శాఖ డీజే సౌండ్స్ కు అనుమతి లేదని ప్రకటనలు ఇచ్చినప్పటికీ రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధుల ఒత్తిడితో చివరికి ఉత్సవాలలో అనుమతులు ఇవ్వాల్సి వస్తుంది.పండుగలు వివాహాలు ఊరేగింపులు రాజకీయ కార్యక్రమాలు ఇతర సామాజిక వేడుకల్లో డీజే సౌండ్ వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. సంగీతం సంబరాలు ప్రజల జీవితాల్లో ఆనందాన్ని నింపాల్సినవే. అయితే పరిమితులు దాటి భారీ శబ్దంతో డీజేలు నిర్వహించడం వల్ల అదే ఆనందం కొందరికి తీవ్ర ఇబ్బందిగా మారుతోంది.

అతిగా ఎక్కువసేపు వినిపించే శబ్దం వల్ల చెవులపై ప్రభావం పడటంతో పాటు నిద్రకు భంగం ఒత్తిడి ఆందోళన తలనొప్పి వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. ముఖ్యంగా చిన్నపిల్లలు వృద్ధులు గర్భిణీలు అనారోగ్యంతో బాధపడుతున్న వారు తీవ్ర అసౌకర్యానికి గురయ్యే అవకాశం ఉంది.కొన్ని సందర్భాల్లో డీజే శబ్దంతో గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఇబ్బందులు పెరగవచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే డీజే శబ్దమే నేరుగా ఒక వ్యక్తి మరణానికి కారణమైందని ప్రతి ఘటనలో చెప్పాలంటే వైద్య, పోలీసు దర్యాప్తు ఆధారాలు అవసరం. అందువల్ల ప్రతి మరణాన్ని డీజే శబ్దంతో నేరుగా అనుసంధానించడం కాకుండా అధిక శబ్దం వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలను తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉంది.వినోదం కోసం ఇతరుల ఆరోగ్యాన్ని పణంగా పెట్టొద్దు

**కఠిన నియంత్రణ అవసరం**

శబ్ద కాలుష్యాన్ని కేవలం చట్టపరమైన సమస్యగా కాకుండా ప్రజారోగ్య సమస్యగా చూడాల్సిన అవసరం ఉంది. అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో ప్రజల్లో కూడా శబ్ద కాలుష్యంపై అవగాహన పెంచాలి.వేడుకలు జరుపుకోవడం తప్పు కాదు.కానీ ఆ వేడుకల వల్ల ఇతరుల ఆరోగ్యం ప్రశాంతత ప్రాణ భద్రతకు ముప్పు ఏర్పడకూడదు.

డీజే శబ్దం ఆనందానికి ప్రతీక కావాలి కానీ ప్రజల ఆరోగ్యానికి ఆందోళనగా మారకూడదు. బాధ్యతాయుతమైన వినోదం నియంత్రిత శబ్దం, కఠినమైన అమలు ఇవే ఆరోగ్యకరమైన సమాజానికి అవసరం.

**డిజె సౌండ్స్ తో తీవ్ర నష్టాలు**

డీజే సౌండ్‌ను అధిక శబ్దంతో ఎక్కువసేపు వినిపించినప్పుడు అనేక రకాల నష్టాలు కలగవచ్చు.

వినికిడి సమస్యలు -- అధిక శబ్దానికి పదేపదే గురైతే చెవుల్లో మోగడం (టిన్నిటస్) వినికిడి తగ్గడం వంటి సమస్యలు రావచ్చు.

గుండెపై ఒత్తిడి -- తీవ్రమైన శబ్దం శరీరంలో ఒత్తిడి ప్రతిస్పందనను పెంచి గుండె కొట్టుకునే వేగం రక్తపోటుపై ప్రభావం చూపవచ్చు.

నిద్రకు భంగం -- రాత్రివేళ డీజే శబ్దం నిద్రను దెబ్బతీసి మరుసటి రోజు అలసట ఏకాగ్రత తగ్గడానికి కారణమవుతుంది.

మానసిక ఒత్తిడి నిరంతర శబ్దం చిరాకు ఆందోళన ఒత్తిడి వంటి సమస్యలను పెంచవచ్చు.

చిన్నపిల్లలు వృద్ధులకు ఇబ్బంది వీరికి అధిక శబ్దం ప్రత్యేకంగా అసౌకర్యాన్ని కలిగించవచ్చు. అనారోగ్యంతో ఉన్నవారికి ప్రశాంత వాతావరణం అవసరం. విద్యార్థులకు అంతరాయం చదువు ఏకాగ్రత జ్ఞాపకశక్తికి అవసరమైన ప్రశాంత వాతావరణం దెబ్బతింటుంది. రోగులకు ప్రమాదకరమైన అసౌకర్యం ఆసుపత్రులు లేదా రోగుల నివాస ప్రాంతాల దగ్గర భారీ శబ్దం తీవ్ర ఇబ్బందిని కలిగించవచ్చు.

ప్రజా భద్రత సమస్యలు చాలా పెద్ద శబ్దంలో వాహనాల హారన్‌లు అత్యవసర వాహనాల సైరన్లు వంటి ముఖ్యమైన శబ్దాలు వినిపించకపోవచ్చు.

ప్రమాదాల అవకాశం అధిక శబ్దంతో కార్యక్రమాల్లో జనసమూహం నృత్యం వాహనాల రాకపోకలు కలిసినప్పుడు ఇతర భద్రతా ప్రమాదాలు కూడా పెరగవచ్చు.

ముఖ్యంగా డీజే శబ్దం వల్ల ప్రతి మరణం నేరుగా సంభవిస్తుందని చెప్పడం శాస్త్రీయంగా సరైంది కాదు. అయితే అధిక శబ్దం ఆరోగ్యంపై ప్రభావం చూపగలదు కాబట్టి శబ్ద పరిమితులు సమయ పరిమితులు పాటించడం ప్రజారోగ్యానికి ముఖ్యమైనది.

## మోక్ష కర్ర గణపతిని దర్శించుకున్న ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి...



**లోకేశ్వరం, సెప్టెంబర్ 19 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో కొలువుదీరిన ప్రసిద్ధ 'మోక్ష కర్ర గణపతి'ని ముధోల్ మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి శనివారం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

గ్రామానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డికి గ్రామస్థులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు. గణపతి సన్నిధిలో పూజా కార్యక్రమాలు ముగిసిన తర్వాత,గణేష్ ఉత్సవాల సందర్భంగా గ్రామంలో నెలకొన్న ఆధ్యాత్మిక, భక్తి వాతావరణంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ బాయి, మాజీ ఎంపీపీ లలిత, భోజన్న, ఆసమ్ మాధవ్, గైక్వాడ్ సాయినాథ్, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్థులు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.పూజా కార్యక్రమాల అనంతరం స్థానిక గ్రామ పెద్దలు నాయకులు విఠల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## రాయగూడెంలో మొక్కను నాటిన సర్పంచ్ వేణు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** నేలకొండపల్లి మండలం, రావయగూడెం గ్రామ పంచాయతీ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నాటుదాము ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమంలో బాగంగా ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బోయిన వేణు మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమ కుమార్ కోసూరు అన్నపూర్ణ కోసూరు రమాదేవి బోయిన రేణుకా రావు కోసూరు పానకాలు స్కూల్ హెచ్ఎం గ్రామ పంచాయతీ కార్యదర్శి సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్యంపై గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** స్వచ్ఛతా హి సేవా ప్రచారంలో భాగంగా విబిజి రామ్ జి, సెర్ప్ సిబ్బందితో జిల్లా గ్రామీణ స్వచ్ఛ భారత్ మిషన్, గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అవగాహన సమావేశం నిర్వహించారు.

సమావేశంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ, చెత్తను వివిధ పద్ధతుల్లో వేరు చేయడం, తగ్గించడం, పునర్వినియోగం, పునరుత్పత్తి పద్ధతులను ప్రోత్సహించడం పై కూలంకషంగా వివరించారు. వ్యర్థాల నుండి సంపద సృష్టించే విధానాలు, పరిశుభ్రత, పారిశుధ్యం, చెత్త నిర్వహణ పద్ధతులపై సిబ్బందికి స్పష్టమైన అవగాహన కల్పించారు. గ్రామాలు పచ్చదనంతో, పరిశుభ్రంగా వికసించాలంటే సమాజ భాగస్వామ్యం ఎంతో అవసరమని, పర్యావరణహిత స్థిరమైన జీవన పద్ధతులను పెంపొందించుకోవాలని వివరించారు. అనంతరం అందరూ స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కోతలతో ప్రజలు రైతు విలవిల

**మండల విద్యుత్ శాఖ కార్యాలయం ముందు బీజేపీ ధర్నా**



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** నేలకొండపల్లి మండలంలో విద్యుత్ కోతలతో సామాన్య ప్రజలతో పాటు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ బీజేపీ పార్టీ కదం తొక్కింది. మండలంలోని కొత్త కొత్తూరు విద్యుత్ కార్యాలయం ముందు బీజేపీ శ్రేణులు భారీ ధర్నా నిర్వహించాయి. ఈ ఆందోళనకు వైసీపీ మండల నాయకులు కూడా సంఘీభావం తెలపడంతో కార్యక్రమం మరింత ఉధృతంగా సాగింది.ఈ సందర్భంగా నేలకొండపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేక భూములు బీటలు వారుతున్నాయని అరకొర వర్షాలతో ఆశగా నాట్లు వేసుకున్న రైతులకు కరెంటు అందక పంటలు కళ్లముందే ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విచ్చలవిడిగా కరెంటు కోతలతో సామాన్య ప్రజలు ఇంట్లో కరెంటు లేక ఫ్యాన్లు లేక ఉండలేకపోతున్నారని ఆరోపించారు.రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. రోజుకు 3-4 గంటలు కూడా కరెంటు రావడం లేదు. మోటార్లు తిరగక, నీరు అందక నాట్లు ఎండిపోతుంటే రైతు గుండె పగిలిపోతోందని ఆయన విమర్శించారు.

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే విద్యుత్ పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల పరిస్థితి ఏంటని సుధాకర్ ప్రశ్నించారు. మంత్రి ఇలాకా అని చెప్పుకుంటున్న నేలకొండపల్లిలోనే రైతులు కరెంటు కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి రావడం సిగ్గుచేటని అన్నారు.

ధర్నా సందర్భంగా కార్యకర్తలు సీఎం డౌన్ డౌన్ రైతులను ఆదుకో కరెంటు కోతలు ఆపాలి అంటూ భారీ నినాదాలు చేశారు. దీంతో కొత్త కొత్తూరు విద్యుత్ కార్యాలయం పరిసరాలు మార్మోగాయి. అధికారులు స్పందించి వెంటనే విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపీ మండల నాయకులు బాజా రామకృష్ణ బిజెపి మండల నాయకులు సూరపల్లి జ్ఞాన రత్నం కూరాకుల దివాకర్ కొండా హర్షవర్ధన్ పిట్టల సూరిబాబు ఏపూరి సత్యనారాయణ మూడు రమేష్ కొమపులి స్వామి దాసు కాలింగ్ వెంకటేశ్వర్లు కాలింగ్ వీరయ్య వైయస్సార్సీపి మండల ఉపాధ్యక్షులు కే మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ కు తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాక

### తోల్కట్ట చౌరస్తాలో టిఆర్ఎస్ పార్టీ జెండావిష్కరణ విజయవంతం చేయండి



**రంగారెడ్డి అక్షిత బ్యూరో:** చలో కొడంగల్ పంచ జన్య సంకల్ప సభ కార్యక్రమానికి నేడు విచ్చేస్తున్న కల్వకుంట్ల కవితమ్మ కు మొయినాబాద్ మండల టిఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాలని టిఆర్ఎస్ పార్టీ చేవేళ్ల నియోజకవర్గం ఇంచార్జి బేగరి రాజు శనివారం నాడు మీడియా తో తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ చేవేళ్ల అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి బేగరి రాజు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండల కేంద్రం కాలేజీ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న పంచజన్య సంకల్ప సభకు ఉమ్మడి మహబూబ్ నగర్, ఉమ్మడి రంగారెడ్డి, రాష్ట్ర నలుమూలల నుండి టి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి లు,రాష్ట్ర నాయకులు టిఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొంటున్నారని ఈ సభ ద్వారా రాష్ట్ర రాజకీయాలలో పెనుమార్పు ఉండబోతుందని పంచ జన్య అంటే ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం, తెలంగాణ రక్షణ సేన పార్టీ తోనే సాధ్యమవుతుందని అన్నారు.

## కేటీఆర్‌కు శ్రీశైలం 98 జీవో నిర్వాసితుల వినతి

### కేటీఆర్‌ను కలిసి గోడు వెళ్లబోసుకున్న నిర్వాసితులు

### చిన్నంబావి మండల నాయకుల చొరవతో కేటీఆర్‌కు నిర్వాసితుల వినతి

### 98 జీవో పరిధిలో 2 వేల ఉద్యోగాలు కల్పించాలని విజ్ఞప్తి





**చిన్నంబావి, అక్షిత న్యూస్:** చిన్నంబావి మండల కేంద్రంలో శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యను పరిష్కరించి 98 జీవో పరిధిలో 2 వేల ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ నిర్వాసితులు కేటీఆర్‌కు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగాల కోసం ఏళ్లుగా ఎదురు చూస్తున్నామని, పలువురు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించాలని కేటీఆర్‌ను కోరారు. అభిలాష్‌రావు, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, జడ్పీటీసీ వెంకటరమణమ్మ, మాజీ సర్పంచ్ గోవిందు, శ్రీధర్‌రెడ్డి తదితర మండల నాయకుల ఆధ్వర్యంలో నిర్వాసితులు కేటీఆర్‌ను కలిశారు. తమ సమస్యను మంత్రుల దృష్టికి తీసుకెళ్లేందుకు చొరవ చూపిన మండల నాయకులకు నిర్వాసితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నిర్వాసితులు వివరించిన సమస్యలను కేటీఆర్ సానుకూలంగా విన్నారని, 98 జీవో నిర్వాసితుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అసెంబ్లీలో ప్రస్తావించే విషయంపై సానుకూలంగా స్పందించారని నిర్వాసితులు తెలిపారు. తమ సమస్యను ఓపికగా విని సానుకూలంగా స్పందించిన కేటీఆర్‌కు నిర్వాసితులు కృతజ్ఞతలు తెలిపారు.

# గణేశ్ నిమజ్జనోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

### గణేష్ నిమజ్జనోత్సవానికి పటిష్ట బందోబస్తు: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

### గణేశ్ నిమజ్జన ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్,ఎస్పీ



**జగిత్యాల అక్షితబ్యూరో:** గణేశ్ నిమజ్జనశీ శాంతియుతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సజావుగా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. ఈ రోజు జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తో కలిసి గణేష్ నిమజ్జన ప్రాంతాలైన జగిత్యాలలో చింతకుంట చెరువు, కోరుట్లలో పెద్దవాగు, మెట్ పల్లిలోని వట్టి వాగు, ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... నిమజ్జన ఘాట్‌ల వద్ద ప్రజలకు తాగునీరు, లైటింగ్, శానిటేషన్ వంటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు.



నిమజ్జనం కు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అదికారులను ఆదేశించారు. విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడ విద్యుత్ షాక్ గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ వారికి సూచించారు.

మున్సిపల్,విద్యుత్, రెవెన్యూ అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో నిమజ్జన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

ఈ సందర్బంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ... వినాయక నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా పూర్తి కావడానికి పోలీస్ శాఖ తరఫున అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. నిమజ్జనం అంతయు ప్రశాంత వాతావరణం లో పూర్తి అయ్యేలా అవసరమైన ప్రాంతాలలో సిసి కెమెరాలను, వీడియోగ్రఫీ ఏర్పాటు చేశామని, స్థానిక గజ ఈతగాళ్లను నిమజ్జనం ప్రాంతములో అందుబాటులో ఉంచమని, శోభాయాత్ర వెళ్ళేమార్గం లో ఇతర శాఖల యొక్క సమన్వయము తో ఎటువంటి అవాంతరములు తలెత్తకుండా పటిష్టమైన చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా డీజే లు, సౌండ్ సిస్టంలు, బాణాసంచా కాల్చడం వంటివి చేయరాదని తెలిపారు. చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, చట్టానికి లోబడి నడుచుకోవాలని తెలిపారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక నిమజ్జనం శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసు వారికి సహకారం అందించాలని కోరారు.

## మహిళా సంఘాల అభివృద్ధిపై విస్తృత చర్చ



**కౌడిపల్లి, అక్షిత న్యూస్:** కౌడిపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో వెలుగు గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో వార్షిక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక సర్పంచ్ లక్ష్మీకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహాసభలో మహిళా సంఘాల అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, రుణాల నిర్వహణ, ఆర్థిక వ్యవహారాలు, సంఘాల భవిష్యత్ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా సీసీ రజిత మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా సంఘాల ద్వారా అందుతున్న అవకాశాలను వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామాల్లో కొత్త సంఘాల ఏర్పాటు, ఇప్పటికే ఉన్న సంఘాలను మరింత బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.

పావుల వడ్డీ, ఎన్‌పీఏ, స్త్రీనిధి రుణాలు, రుణాల చెల్లింపులు, సంఘాల ఆడిట్ తదితర అంశాలపై సభ్యులకు అవగాహన కల్పించారు. సంఘాల ఆర్థిక వ్యవహారాలను పారదర్శకంగా నిర్వహిస్తూ, రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా సంఘాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. చిన్న సంఘాల పనితీరు, సభ్యుల సమస్యలు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా సమావేశంలో చర్చించారు.

మహిళా సంఘాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు సమష్టిగా కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మౌనిక, మహేష్ యాదవ్, వీవోఏ షాహిన్ బేగం, వెలుగు గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు, కార్యదర్శి, చిన్న సంఘాల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### నర్సాపూర్ పీఎం జడ్పీహెచ్ఎస్‌లో యూనిఫాంలు, షూస్ పంపిణీ



**నర్సాపూర్, అక్షిత న్యూస్:** నర్సాపూర్ పట్టణంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పాఠశాల యూనిఫాంలు, షూస్ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సంక్షేమం, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాలను ముఖ్య అతిథులుగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ రాజు యాదవ్, మండల విద్యాధికారి తారాసింగ్, 2వ వార్డు కౌన్సిలర్ సుధీర్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు ఎం. సామ్య చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ రాజు యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి విద్యలో రాణించాలని సూచించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సామ్య మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించడంతో పాటు క్రీడలు, సహపాఠ్య కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. సకాలంలో యూనిఫాంలు, షూస్ అందడం పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి. శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.